పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# నిర్లక్ష్యం వీడి ప్రజాసమస్యలపై దృష్టి పెట్టండి



### ముఖ్య నేతల సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పలమనేరు ఏప్రిల్ 16, (పెన్ పవర్) :** నిర్లక్ష్యం వీడి ప్రజా సమస్యలపై నాయకులు దృష్టి సారించాలని శాసన సభ్యుల అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ యూనిట్ క్లస్టర్ మరియు బూత్ ఇంచార్జిలు ముఖ్యనేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయా అనే విషయంపై నాయకులకు పూర్తి అవగాహన అవసరమన్నారు. ముఖ్యంగా రేషన్ పంపిణీలో ప్రజలు సమస్య ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని,అదే విధంగా తాగునీరు ఇబ్బందులు ఎక్కడైనా ఉన్నట్లయితే నాయకులు గుర్తించి వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రధానంగా పార్టీకి సంబంధించిన కుటుంబ సాధికారిక సారథి, గ్రామ స్థాయి మొదలు పార్లమెంటు అనుబంధ కమిటీల నియామకం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, రంగనాథ్,నాగరాజు రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, కుట్టిలతో పాటు సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యంగౌడు, ఖాజాపీర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పిజిఆర్ఎస్ అర్జీని తనిఖీ చేసిన కలెక్టర్



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** క్షేత్రస్థాయిలో రెవెన్యూ సదస్సులలో ఇచ్చిన (పీజీ ఆర్ఎస్) అర్జీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. బుధవారం సాయంత్రం గుంతకల్ మండల కేంద్రం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ల్ వచ్చిన అర్జీని జిల్లా కలెక్టర్ పరిశీలించి, అర్జీదారుల పిటిషన్ పై సమగ్రంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో వచ్చినటువంటి సమస్యలను సీరియస్ గా తీసుకొని నాణ్యతతో పరిష్కరించే విధంగా ప్రతివారం ఒక అర్జీదారుని, రైతు పొలం దగ్గర లేదా ఇంటి వద్దకు వెళ్లి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చేసే విధంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎనిమిది మంది నియోజకవర్గం ప్రత్యేక అధికారులు వెళ్లడం జరుగుతున్నదన్నారు. అందులో భాగంగా గుంతకల్లు మండలం నక్కలదొడ్డి గ్రామ పరిధిలోని వి.మునే నాయక్ S/O మంగు నాయక్ అనే అర్జీదారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వేదికలో సర్వేనెంబర్ 342 నందు ఎల్పిఎం నెంబర్ 1214లో విస్తీర్ణంలో 84.94 ఎకరాలపైకి నాలుగు ఎకరాల భూమికి హద్దులు చూపించి మరియు అసైన్మెంట్ సబ్ డివిజన్ కొరకు అర్జీని సమర్పించి ఉన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సంబంధిత పొలంలో పర్యటన చేసి సమగ్రంగా వివరాలు ఆరా తీశారు. విలేజ్ సర్వేయర్ పిటిషన్ తో చదివించారు. జిల్లా కలెక్టర్ అర్జీదారునికి అర్జీ ఎక్కడ ఇచ్చారని అడగగా, అర్జీదారుడు మండల స్థాయిలో ఒక అర్జీని, జిల్లాస్థాయిలో ఒక అర్జీని ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్‌కి తెలిపారు. అర్జీదారుడు సాగు చేస్తున్న భూమి హద్దులను అడిగి తెలుసుకున్నారు. విలేజ్ సర్వేయర్ దీనిపై ఏమి చర్యలు తీసుకున్నారో తెలపాలని జిల్లా కలెక్టర్ అడిగారు. విలేజ్ సర్వే సమాధానంగా ఈ భూమిని జనవరి నెలలో రీ సర్వే చేయడం జరిగిందని, రీసర్వే నందు అర్జీదారుడు సాగు చేస్తున్న భూమిని గట్టు మేరకు సర్వే చేయడం జరిగిందని, ఎల్.పి.ఎం 1214 లో విస్తీర్ణం 84.94 A-C ఉన్నదని, కానీ అర్జీదారుడు సాగు చేయుచున్న గట్టు వేరొక సర్వే విస్తీర్ణంలో 1.54 A-C భూమి ఉన్నదని, కావున మీ యొక్క అనుభవంలో ఉన్న విస్తీర్ణం సబ్ డివిజన్ చేయాలని చెప్పడం తరువాయి 4లో..

# ధర్మవరంలో అభివృద్ధి పవనాలు

### ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్



**ధర్మవరం రూరల్ పెన్ పవర్ ఏప్రిల్ 16 :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివృద్ధికి చిరునామా అని, అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం మండలం నేలకోట గ్రామానికి చెందిన బీసీ మరియు ఎస్సీ సామాజిక వర్గ నాయకులు అదెప్ప, కోటప్ప గార్లు వారి అనుచర వర్గం భారతీయ జనతా పార్టీ తత్వానికి ఆకర్షితులై, గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు.

వీరికి మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు వీరు ఆకర్షితులయ్యారని, భాజపా నాయకత్వంపై నమ్మకంతో నేడు పార్టీలోకి చేరడం హర్షణీయమన్నారు. గత వైసీపీ పాలనలో ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, ధర్మవరం ప్రజలు ఆ పాలనలో అనుభవించిన బాధలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. గ్రామాల్లో రోడ్లు లేక ప్రయాణం కష్టమైన పరిస్థితులు, నీటి కొరత, వైద్యం లేని పరిస్థితులు ప్రజలను ఎంతో ఇబ్బందులకు గురి చేశాయన్నారు. కాని నేడు, మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ కృషితో గ్రామీణాభివృద్ధికి పునాదులు పడుతున్నారన్నారు.

సిమెంట్ రోడ్లు, దయాలసిస్ సెంటర్లు, అమృత్ పథకం కింద మంజూరైన మునిసిపల్ అభివృద్ధి పనులు, మంచినీటి ప్లాంట్లు, బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు, హ్యాండ్లూమ్ క్లస్టర్ల స్థాపన ౦ ఇవన్నీ గత 10 నెలల్లోనే జరిగిన అభివృద్ధి సంకేతాలని పేర్కొన్నారు. సత్యకుమార్ యాదవ్ గారు ధర్మవరం ప్రజల గుండెల్లో ఉన్న నాయకుడని, ప్రజల మధ్య జీవించే, వారి బాధలు తెలుసుకునే ప్రజానాయకుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శకత, అభివృద్ధి, సంక్షేమం మీద నిలబడే పాలన అందించడానికి భాజపా సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ముందు ముందు నేలకోట గ్రామంలో సచివాలయం ఎదురుగా కొత్తగా నిర్మించిన రచ్చకట్టను ప్రారంభించిన హరీష్ బాబు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ భాజపా మోదీ నేతృత్వంలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తోంది. అలాగే మన ధర్మవరం నియోజకవర్గంలో సత్యకుమార్ యాదవ్ తీసుకుంటున్న తరువాయి 4లో..

# జిల్లాలో ఎస్సి కార్పోరేషన్ ద్వారా 828 యూనిట్ల ఏర్పాటు

### డిసిసి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**వైయస్సార్ కడప, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ప్రత్యేక డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (DCC) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిర్దేశించిన పలు రకాల ఋణ లక్ష్యాలపై ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగులకు వివిధ రకాల సెక్టార్ల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించేందుకు సబ్సిడీ రుణాలను అందిస్తోందన్నారు. అందులో తరువాయి 4లో..

# నకిలీ అకౌంట్‌లపై అప్రమత్తంగా ఉండాలి

- సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్‌లు సృష్టి
- నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు పాల్పడుతున్న గుర్తు తెలియని వ్యక్తులు
- నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బు పంపరాదు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 16 :** సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్‌లు సృష్టించి.. నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు గుర్తు తెలియని వ్యక్తులు పాల్పడుతున్నారని, నకిలీ అకౌంట్‌లపై సహ ఉద్యోగులు, ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సూచించారు. సహ ఉద్యోగులైనా, తెలిసినవారైనా నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బులు పంపరాదన్నారు. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టించి డబ్బులు అడుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, జిల్లాలో ఒక మున్సిపల్ కమిషనర్, ఒక తహసిల్దార్, ఇతర ఉన్నతాధికారుల నకిలీ అకౌంట్‌లను సోషల్ మీడియాలో సృష్టించి డబ్బులు కావాలని అడగడం జరిగిందన్నారు. ఈ విషయమై ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.

పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతనే డబ్బులు పంపాలని సూచించారు. తెలిసినవారైనా, సహ ఉద్యోగులైన మెసేజ్ లు వచ్చిన వెంటనే డబ్బులు పంపరాదని, వారితో ఫోన్లో మాట్లాడి నిర్ధారించుకోవాలని, నకిలీ అకౌంట్ల విషయమై తమ పొరుగు వారికి కూడా తెలియజేయాలన్నారు. ఎవరికైనా సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్ల నుంచి మెసేజ్ లు వచ్చిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. పలు సంఘటనలు జరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.

### మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను అందించేందుకు

# రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది

### మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009 : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్, 16 :** మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం అధికారిక వాట్సాప్ నంబర్ 95523 00009 ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. పౌరసేవలు అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్ ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 254కి పైగా సేవలు అందిస్తుందన్నారు. జూన్ నెలకు 500కు పైగా సేవలందించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తదుపరి దశలో వెయ్యికి పైగా సేవలందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఐటీ, రియల్ టైం గవర్నెన్స్ శాఖ అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్ తెలిపారు. పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లో మనమిత్ర పేరిట 95523 00009 అనే నంబర్ను సేవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చదువురాని వారు కూడా కేవలం వాయిస్ మెసేజ్ ద్వారా కూడా పనిచేసేలా చాట్ బాట్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునేలా సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. పరీక్షల హాల్ టికెట్లు కూడా విద్యార్థులు వాట్సాప్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రస్తుతం తెలుగు, ఆంగ్ల భాషల్లో సేవలందిస్తున్నామన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకొచ్చేందుకు ఇంటింటికి కరపత్రాలను కూడ పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పౌరులు ఇంటి నుంచి బయటకు రావాల్సిన అవసరం లేకుండా ఒకే వాట్సప్ మెసేజ్ తో పౌర సేవలను అందుబాటులోకి తీసుకొని రావడమే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్,, ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అలాగే విద్యుత్తు బిల్లులు. ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించవచ్చన్నారు. ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, రిఫండ్, పీడ్బ్యాక్ తదితర సేవలు వాట్సప్ ద్వారా పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రాజెక్ట్ డైరెక్టర్ విస్తృత పర్యటన



**కుప్పం/పెన్ పవర్/ఏప్రిల్ 16 :** కుప్పం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డుకు సంబంధించిన ఏరియాలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రోడ్లు, నీటి ట్యాంకర్లు నీటి పైప్లైన్లు కాలువలు వాటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగినది. పాఠశాలకు కాంపౌండ్ వాల్, ఆటలుస్థలం వంటివి పరిశీలించడం జరిగినది. దాదాపు 30 లక్షలు రూపాయలు దాకా పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను పీడీ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్ మరియు యూనిట్ ఇన్చార్జి, బూత్ ఇంచార్జి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కుప్పం మున్సిపాలిటీ 2వ వార్డులో సీగలపల్లి, చిన్నశీగలపల్లి, నారాయణ పురం, హనుమంత కొట్టాలు, అనుపు కొండ, మంగాపురం, కోక్కనూరు పెద్దన్న కొటాలు గ్రామాలను సందర్శించారు.

# రెవిన్యూ అధికారులు అన్నిరకాల జీవోలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**కడప, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** రెవిన్యూ అధికారులు అన్నిరకాల జీవోలు, చట్టాలపై అవగాహన పెంచుకుని.. తమ పనితీరు మెరుగు పరచుకొని బాధ్యతాయుతంగా, జవాబుదారి తనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్‌లో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, వీఆర్వో, మండల సర్వేయర్లతో వివిధ రకాల రెవెన్యూ అంశాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం (వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులుగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారిగా క్రోడీకరించుకోవాలని సూచించారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత అని తెలియజేశారు. సమస్యలపైన అవగాహన పెంపొందించ డానికి తహాశీల్దార్లు ప్రతి రోజు ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని, ఆ గ్రామంలోని సమస్యలపై దృష్టిసారించి పరిష్కార మార్గాలను వెదుకుతూ విజయవంతంగా మండల స్థాయిలో రెవెన్యూ సేవల పనితీరును మెరుగు పరచడం జరుగుతోందన్నారు. వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని అర్జీలను నాణ్యతగా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గ్రామస్థాయిలో గుర్తించిన అర్జీలను పరిష్కరించడానికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు వారంలో నాలుగు రోజులు విజిట్ చేసి పూర్తి అవగాహనతో పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు. అలాగే ప్రభుత్వ



భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ఓఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు, చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. 1142 జీవో ప్రకారం ఎలాంటి భూములను ఎవరికి అసైన్ చేయాలి అనే అంశానికి సంబంధించి విధివిధానాలపై, రీ సర్వే, వెబ్ లాండింగ్, మ్యుటేషన్స్ మొదలైన అంశాల్లో క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు ఎదురయ్యే సమస్యలు, అనుభవాలపై సమీక్ష నిర్వహించి, ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులకు, తహసీల్దార్లకు పునశ్చరణ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, ల్యాండ్స్ సర్వే ఎడి మురళీకృష్ణ, నాలుగు రెవిన్యూ డివిజన్ల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వో లు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 16 వ ఫైనాన్స్ కమిషన్ తిరుపతి జిల్లా పర్యటన

## విధులు కేటాయించబడిన అధికారులు ఏర్పాట్లు పక్కాగా బాధ్యతగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్

**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** ఈ నెల ఏప్రిల్ 17న రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం 16 వ ఫైనాన్స్ కమిషన్ జిల్లాకు రానుందని, విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా చేపట్టాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. 16వ ఆర్థిక కమిషన్ చైర్మన్ డా.అరవింద్ పనగారియా గారు, వారితో పాటు 15 మంది సభ్యులతో కూడిన 16వ ఆర్థిక కమిషన్ ఏప్రిల్ 17 న ఉదయం విజయవాడ నుండి బయలుదేరి 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 11.30 గంటలకు తాజ్ హోటల్ చేరుకొని మధ్యాహ్నం భోజన అనంతరం తాజ్ హోటల్ నుండి 2 గం.లకు బయల్దేరి తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని మధ్యాహ్నం 2.30 గంటల నుండి 3.15 గంటల వరకు గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశ మవుతారు. అనంతరం మధ్యాహ్నం 3.15 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్బన్ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైతారని, సాయంత్రం 4 గం.ల నుండి 4.45 గం.ల వరకు వాణిజ్య మరియు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమవుతారని తెలిపారు. అనంతరం తాజ్ హోటల్ చేరుకుని స్వల్ప విశ్రాంతి



అనంతరం తిరుమలకు బయల్దేరి రాత్రి 7.30 గ.లకు అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేసి మరుసటి దినం 18 వ తేదీన ఉదయం శ్రీవారి దర్శనం అనంతరం ఉదయం 5.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి బయల్దేరి వెళ్లి అక్కడ అల్పాహారం అనంతరం 9గం.లకు ఢిల్లీ కి తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ గారు జెసి శుభం బన్సల్ తో కలిసి సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న విమానాశ్రయానికి చేరుకునే 16 వ ఆర్థిక కమిషన్ చైర్మన్ గారికి, సభ్యులు, డెలిగేట్స్ కు రిసీవింగ్, ప్రోటోకాల్ అంశాలను జాగ్రత్తగా విధులు కేటాయించబడిన అధికారులు చేపట్టాలని సూచించారు. లైజన్ అధికారులు వారి సంబంధిత కమిషన్ సభ్యులతో ముందస్తుగా మాట్లాడి వాహనాలు, వసతి తదితర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. మీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. వివిధ శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ఉన్నతాధికారులు కూడా రానున్నారని సంబంధిత అధికారులందరూ అన్ని ఏర్పాట్లు పక్కాగా బాధ్యతగా చేపట్టాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో తిరుపతి మునిసిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఆర్డీవో తిరుపతి రామ్మోహన్, శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం



**పలమనేరు ఏప్రిల్ 16, (పెన్ పవర్) :** ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయి. 2024 -25 విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరినందున పలమనేరు మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారిని లీలారాణి ఆధ్వర్యంలో పట్టణంలోని గుండు బావి పాఠశాల నందు వార్షికోత్సవము నిర్వహించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలను సాధించాలని, చదువుతోపాటు క్రీడలు సాంస్కృతి రంగాలలో కూడా మంచి ప్రతిభ చూపాలని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడిన విద్య, నైపుణ్యంతో కూడిన ఉపాధ్యాయులు, క్రమశిక్షణతో కూడిన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లోనే అందిస్తున్నారని, కావున తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమారాణి, లక్ష్మీనారాయణ, భాస్కర్, సి.ఆర్.ఎం.టి,ఏ.కే.ఎస్ హరిబాబు పాఠశాల చైర్పర్సన్, కమిటీ మెంబర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సినీనటుడు సప్తగిరి ప్రసాద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**పలమనేరు ఏప్రిల్ 16,(పెన్ పవర్) :** సినీనటుడు సప్తగిరి ప్రసాద్ ను పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పరామర్శించారు. సప్తగిరి ప్రసాద్ తల్లి చిట్టెమ్మ ఇటీవల మృతి చెందారు. తిరుపతిలోని సి ఎస్ కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగిన సంస్మరణ కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలిసి అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళర్పించారు. సప్తగిరి ప్రసాద్‌తో పాటు ఆయన కుటుంబీకులను ఇరువురు ఎమ్మెల్యేలు పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ ఎం.భక్తవత్సలం



**తిరుపతి, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** తిరుపతి టౌన్ డి.ఎస్.పిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్‌ని మర్యాదాపూర్వకంగా కలిసిన ఎం.భక్తవత్సలం.

## శనివారం జాతీయ లోక్ అదాలత్

**కడప పెన్ పవర్ ఏప్రిల్ 16 :** జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 10-05-2025 (శనివారం) తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. మరింత సమాచారం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్: 08562 258622, 244622. ఈమెయిల్ అడ్రస్: కడప.డీకోర్ట్స్.జిఓవి.ఇన్. సంప్రదించగలరని గౌరవ శ్రీ ఎల్.వెంకటేశ్వరరావు కడప మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు ఇంచార్జ్ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## భూసారపరీక్ష - నేలకు రక్ష : కుప్పం మండల వ్యవసాయధికారి ఫయాజ్



**కుప్పం/పెన్ పవర్/ఏప్రిల్ 16 :** నేలలోని ఆరోగ్య పరిస్థితి తెలుసు కోడానికి రైతులందరు భూసార పరీక్షలు చేయించుకోవాలని కుప్పం మండల వ్యవసాయ అధికారి ఫయాజ్ కోరారు. కుప్పం మండలం లోని రైతులకు ఉచితంగా భుసార పరీక్షలు చేస్తున్నట్లు అయన తెలిపారు. భుసార పరీక్షలు చేపించుకొని అందుకు అనుగుణంగా ఎరువులు వాడటం ద్వారా ఎరువుల పెట్టుబడి తగ్గించుకోవచ్చు అన్నారు. నేలలోని సారం తగ్గి దిగుబడులు సరిగ్గా రావడం లేదు అన్నారు. అవసరం ఉన్న లేకున్నా అధిక ఎరువులు వాడటం ద్వారా నేల సాగుకు పనికి రాకుండా చౌడు భూములుగా మారుతున్నాయి అన్నారు. నేల పరీక్ష లు చేసుకోవడం చౌడు భూములు మరియు క్షారా భూములు బాగు చేస్కోవచ్చు అన్నారు. రైతులు ప్రతి 2-3 సంవత్సరాలకు ఒక సారి తప్పకుండ భుసారా పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండి ప్రతి రైతుకు భుసార పరీక్షలు సాంపిల్స్ సేకరించి చిత్తూర్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ పంపాలన్నారు. భుసార పరీక్ష సాంపిల్స్ తీసే సమయం లో నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం సాయిల్ సాంపిల్స్ సేకరించాలన్నారు. భుసారా పరీక్షలు చేపించుకొనే రైతులు మీ రైతు సేవ కేంద్రాలలో వెళ్లి ఆర్.ఎస్. కె. ఇంచార్జి లను కలిసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. భుసార పరీక్ష లో రైతులకు ఏదైనా ఇబ్బంది ఉన్న లేక సాయిల్ సాంపిల్స్ తీస్కోవాలన్నా నేరుగా తనకు (8331057784.) ఫోన్ చేయచ్చు అన్నారు.

## నాబార్డ్ రుణ ప్రణాళిక ఆవిష్కరణ : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా నాబార్డు రుణప్రణాళిక రూ. 18,032.41 కోట్లతో రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుదవారం జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు నాబార్డు రూపొందించిన రుణప్రణాళికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రణాళిక జిల్లా సమగ్రాభివృద్ధికి తోడ్పాటు ను అందించాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు విస్తృతం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డిజిటల్ లావాదేవీల్లో పిన్, పాస్ వర్డ్, సీవీవీల గోప్యత పాటించాలన్నారు. బ్యాంకింగ్ యాప్ లు, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంక్ , డిజిటల్ సేవలపై అన్నీ బ్యాంకుల ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు జిల్లా మేనేజర్ సునీల్, ఎల్డిఎం విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణప్రణాళిక ఇలా ... (రూ .లక్షలలో)

పంటల ఉత్పత్తి మార్కెటింగ్ నిర్వహణ : రూ. 44,5565.60

వ్యవసాయ మరియు అనుబంధముల శాఖ :రూ. 55,3732.57

వ్యవసాయ రంగ మౌలిక వసతులు: రూ .1,9122.25

అనుబంధ రంగాలు కార్యకలాపాలు: రూ.3,0965.90

క్రెడిట్ పొటన్షియల్ ఫోర్ అగ్రికల్చర్ (ఏంబింసి) : రూ 10,49,386.32

మైక్రో,స్మాల్ అండ్ మీడియం ఎంటైర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ ) : రూ. 5,19,916.10

ఎక్స్పోర్ట్ క్రెడిట్ : రూ. 2,890.00

విద్య :రూ. 60,987.50

హౌసింగ్: రూ. 56,250.00

సోషియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వోల్వింగ్ బ్యాంక్ క్రెడిట్ : రూ. 3,888.00

రెనివబెల్ ఎనర్జి (Renewable Energy) : రూ. 6,306.00

ఇతర పనులు : రూ. 1,03,617.50

మొత్తం : 18,032.41 కోట్లు

## దోమల నివారణే ధ్యేయంగా పని చేయాలి : డియంఓ



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** దోమల నివారణే ధ్యేయంగా పనిచేయాలని డియంఓ ఓబులు పేర్కొన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి జిల్లాలో గుర్తించిన 32 మండలాలలోని 64 గ్రామాలలో ప్రతిరోజు రాత్రిపూట నిర్వహించే ఫైలేరియా వ్యాధి రక్త పూతల సర్వే నిర్వహించాలన్నారు. అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం సబ్ యూనిట్ మలేరియా అధికారుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది తరచూ గ్రామాలలో తప్పక ఇంటింటికి సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. ఈనెల 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ప్రతి ఒక్క చోట పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి అవగాహన సమావేశాలు జరపాలన్నారు. ఈ సమావేశంలో సహాయ మలేరియా అధికారి కే.సత్యనారాయణ, మలేరియా సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య, మునాఫ్, బత్తుల కోదండరామిరెడ్డి, తిరుపాల్ నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొని వివిధ అంశాలపైన ప్రసంగించారు.

## అక్రమ ఇసుక రవాణా కోసం గ్రామాలకు వెళ్లే దారి ఆక్రమణ






**పలమనేరు ఏప్రిల్ 16, (పెన్ పవర్) :** నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలం బొమ్మరాజు పల్లి గ్రామ పంచాయతీ పరిధి కంగాణంబండ సమీపంలో ఉన్న కౌండిన్య నదిలో అనునిత్యం అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా ముదరంపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్సీపి కార్యకర్తలు సైతం అక్రమఇసుక రవాణా చేస్తు అధికారులు చూస్తూ ఉండడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇదే క్రమంలో శంకర్రాయలపేట గ్రామ సమీపంలో ఉన్న దొరచెరువు నుండి దండపల్లి చెరువు మధ్యన వెళ్లే కౌండిన్య నదిలో ఎన్నో రోజులుగా లభ్యమవుతున్న ఇసుకను అక్రమ రవాణా చేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు, స్థానిక ముదరంపల్లి గ్రామంలోని అధికార పార్టీ అండతో ప్రతిపక్ష పార్టీ అయినా వైయస్సార్సీపి నాయకులు ఇసుక రవాణా చేయడంపై పలు అనుమానాలు తావిస్తోంది. బొమ్మరాజుపల్లి నుండి కంగాణం బండ వరకు రోడ్డు సమస్య ఉందని అప్పటి మంత్రిగా ఉన్న అమర్నాథ రెడ్డిని కలిసి రెండు గ్రామాల ప్రజలు సమస్య గురించి తమ ఆవేదనను తెలియ పరిచారు. ఈ క్రమంలో ఆయన కచ్చితంగా రోడ్డు మంజూరు చేస్తామని హామీ కూడా ఇచ్చారు. అలాంటి తరుణంలో ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన రోడ్డు మంజూరు చేస్తారో లేదో కానీ ఇక్కడ మాత్రం అక్రమ ఇసుక రవాణా మాత్రం రోజూ చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి రోడ్డు వేయాల్సిన చోట అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుని రోడ్డు మంజూరు చేయవలసిందిగా రెండు గ్రామాల ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బీసీ సంక్షేమ సభను విజయవంతం చేయండి


### రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ



**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 18 :** పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్లో ఈనెల 18వ తేదీన నిర్వహించే బీసీ సంక్షేమ సంఘమును విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ మహాసభ ద్వారా ఐక్యమత్యమును చాటుకుందాము అని వారు పిలుపునిచ్చారు. బీసీలు, చేనేతలు కలిసి అత్యధిక ఓట్లతో ధర్మవరం ఎమ్మెల్యేగా, మంత్రిగా సత్య కుమార్ యాదవ్ను గెలిపించుకోవడం జరిగిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ బీసీ మహాసభకు తెలంగాణ నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటు న్నారని, ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి శంకర్ నారాయణ, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఎమ్మెల్సీ మంగమ్మ హాజరవు తున్నట్టు తెలిపారు. వీరితోపాటు తెలంగాణ బీసీ జాతీయ నాయకులు శ్రీనివాసులు, మానవ హక్కుల సంఘం అధ్యక్షులు చిరంజీవులు పాల్గొంటున్నారని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో 50 సంవత్సరాలుగా బీసీ అభ్యర్థి లేక పోవడం బాధాకరమైన, మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో బీసీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ను మనమందరము గెలిపించుకోవడం ఒక అదృష్టమని వారు తెలిపారు. భవిష్యత్తులో బీసీలకు చేనేత కార్మికులకు సమస్యలను పరిష్కరించుటలో, చేనేతను అభివృద్ధి బాటలో నడిపేందుకు మంచి అవకాశం ఈ మహాసభ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ నీలూరి శ్రీనివాసులు గిర్రాజు శశిధర్ బోయ రవిచంద్ర బీసీ సంఘం అధ్యక్షులు జంగమన్న తో పాటు 50 మంది బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో అభివృద్ధి పవనాలు





**(3వ పేజీ తరువాయి)** అభివృద్ధి చర్యలు, ప్రజలకు అందుబాటులో ఉండే శైలిలో పని చేయడం చూసి మేం ఎంతగానో ప్రభావితులమయ్యాం. కేవలం ఓట్లు వేయించే వాగ్దానాలకే పరిమితం కాకుండా, వాటిని నెరవేర్చే నాయకత్వం మాకు కావాలి. అందుకే మా అనుచర వర్గంతో కలిసి భాజపాలో చేరమన్నారు. ఈ కార్యక్రమంలో అంబాటి సతీష్, మైనార్టీ నాయకులు నబీ రసూల్, నేలకోట రాము, ఏకిల లక్ష్మీనారాయణ, ప్రకాష్ గౌడ్, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతుకుంట రాజు, సాకే చంద్ర మహేష్, నంద నాయక్ చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పిజిఆర్ఎస్ అర్జీని తనిఖీ చేసిన కలెక్టర్



**(3వ పేజీ తరువాయి)** జరిగిందని జిల్లా కలెక్టర్ కి విలేజ్ సర్వేయర్ తెలిపారు. మునినాయక్ భూమి పక్కన ఉన్నటువంటి రైతులతో జిల్లా కలెక్టర్ వీరికు ఎన్ని ఎకరాల భూమి ఉందని, ఎప్పటినుండి తెలుసని, వారిని అడిగారు. వారు మునేనాయక్ నాలుగు ఎకరాలు పొలం ఉందని వారు తెలపగా, రీసర్వే నందు పక్కనున్న వేరొక సర్వే నెంబర్లు ఈ భూమి పోవడం జరిగిందని, అందువల్ల తక్కువ ఉందని వారు తెలిపారు. వీఆర్వోను పసలీ నందు మునినాయక్ పేరు నమోదయి ఉన్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇది ఈ సర్వే సంబంధించిన సమస్య కాదని, ఇది ఒకే సర్వే నెంబర్ నందు ఉన్నదని, ఈ సర్వే నెంబర్ నందు సబ్ డివిజన్ కాలేదని, దాదాపు 85 ఎకరాల వరకు వివిధ పట్టాదారు పాసుపుస్తకాలు నందు నమోదయి ఉన్నారని, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం నోటీసులు ఇచ్చి సబ్ డివిజన్ చేయాలని ఆదేశించారు. సర్వే నంబర్లు ఉన్నటువంటి 35 మంది రైతులకు నోటీసులు ఇచ్చి వారి అందరి డాక్యుమెంట్స్ ను, సాగులో ఉన్న భూమిని పరిశీలించి, అందరూ హాజరయ్యే విధంగా చూసి, వారి సమక్షంలో సబ్ డివిజన్ ను 15 రోజుల్లో పూర్తి చేయాలని తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, విలేజ్ సర్వేయర్, వీఆర్వో సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్ రమాదేవి, ఆర్ఎస్డిటి షేక్షావలి, విలేజ్ సర్వేయర్ శ్రావణి, వీఆర్వో విశ్వనాథ్, సంబంధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎస్సి కార్పొరేషన్ ద్వారా 828 యూనిట్ల ఏర్పాటు

**(3వ పేజీ తరువాయి)** భాగంగా పరిశ్రమల రంగం, ట్రాన్స్పోర్ట్ సెక్టార్, వ్యవసాయ రంగం విభాగాలలో 828 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం యూనిట్లకు రూ 34.40 కోట్లు లక్ష్యం నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందులో లబ్ధి దారుల పెట్టుబడి 1.72 కోట్లు కాగా, బ్యాంకు రుణాల సాయం 19.11 కోట్లు, ప్రభుత్వం సబ్సిడీ రూ13.57 కోట్లు అందించనుందని తెలిపారు. గ్రౌండింగ్ కానున్న ఈ యూనిట్లపై బ్యాంకర్లు, సంబందిత ఫైనాన్స్ కార్పొరేషన్ల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. APOBMMS పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, వారికి ఆర్థిక చేయుత నివ్వడంలో, ప్రభుత్వ ఆశయం నెరవేర్చడంలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. గత ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి చేసిన బ్యాంకర్లను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభినందించారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సం.లో జిల్లా ఆర్థిక వృద్ధిరేటు 15.2% సాధించడానికి పశుసంవర్ధక,హార్టికల్చర్, పరిశ్రమ, సర్వీసుల రంగాలలో రైతులు అభివృద్ధి చెందేందుకు బ్యాంకర్స్‌సహకరించాలని కోరారు. ఈనెల 29వ తేదీన కడప హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నట్లు ఇందులో బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులకు ఆయా బ్యాంకు శాఖలు పంట రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ముందుగా.. ... డిసిసి, సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్దనం వివరించగా అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి అజెండా వివరాలను కలెక్టర్‌కి వివరించారు.

## హౌస్ సైట్స్ రెగ్యులరైజేషన్ జీఓ ఎం.ఎస్ నం.30పై ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హౌస్ సైట్స్ రెగ్యులరైజేషన్ జీఓ ఎం.ఎస్ నం.30పై ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్.

## జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో పద్దుల కమిటీ సమావేశం





**చిత్తూరు పెన్ పవర్ ఏప్రిల్ 16 :** ఆధ్వర్యం లో జిల్లా పరిషత్ సమా వేశపు మందిరం నందు ప్రారంభమైన అసెంబ్లీ పద్దుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు ఎంఎల్ఏలు భూమా అఖిల ప్రియ,నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకట రాజు, పార్థసారధి వాల్మీకి, పాసిం సునీల్ కుమార్, ఏలూరి సాంబ శివ రావ్, ఎమ్మెల్సీలు వరాహ వెంకట సూర్యనారాయణ రాజు,వరుడు కళ్యాణిలు కమిటీ సభ్యులతో పాటు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశం లో అసెంబ్లీ పద్దుల కమిటీ డిప్యూటీ సెక్రటరీ ఎస్ రాజకుమార్, డిఆర్ఓ మోహన్ కుమార్, జిల్లా అధికారులు ఆర్&బి, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు సత్యనారాయణ, చంద్ర శేఖర్ రెడ్డి,విజయ్ కుమార్, జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, డిఈఓ వరలక్ష్మి,సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణ, డిఆర్‌డిఏ పిడి శ్రీదేవి, వ్యవసాయ, ఉద్యాన, ఏపీఎంఐపి,పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ, మధుసూదన్ రెడ్డి, ఆరిఫ్, బాలసుబ్ర మణ్యం, హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, డిఎం&హెచ్ఓ డాక్టర్ సుధారాణి, డిసిహెచ్ఎస్ పద్మాంజలి, జిల్లా సాంఘిక, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు చెన్నయ్య, చిన్నారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పేరిట లంచాలు : బొజ్జల ఆగ్రహం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 16 :** తొట్టంబేడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవకతవకలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఓ ఏజెంట్ను పెట్టుకుని రైతుల నుంచి నగదు డిమాండ్ చేస్తున్నారని గుర్తించారు. ఎమ్మెల్యేకు పర్సంటేజీలు ఇవ్వాలంటూ అధికారులు లంచం తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎబిసి అధికారులు తనిఖీలు చేయాలని, సబ్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

# పెండింగ్ అర్జీలను అలాగే వదిలిపెట్టకుండా చర్యలు తీసుకోవాలి

**- గ్రామస్థాయిలో సమస్యలను పరిష్కరించాలి - వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి**

**- గుంతకల్లు రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 16 :** రెవెన్యూకి సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్నవి, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలిపెట్టకుండా నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గ్రామస్థాయిలో నాణ్యతగా సమస్యలను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి అర్జీలను విచారణ చేసి పరిష్కారం చేయడం చేయాలన్నారు. బుధవారం గుంతకల్లు పట్టణంలోని కసాపురం రోడ్ లోని ఎస్ఎస్‌జిఎస్ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో గుంతకల్లు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించిన జిల్లా అధికారులు, తహసీల్దార్లు, పిజిఆర్ఎస్ సిబ్బంది, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, తదితరులతో ఈ సర్వీసెస్, పీజీఆర్ఎస్, ల్యాండ్ అక్విజేషన్, సర్వీస్ మ్యాటర్స్, కోర్టు కేసులు, 22 ఏ కేసులు, చుక్కల భూమి తదితర అంశాలపై నిర్వహించిన రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, సిసిఎల్ఏ ఆదేశాల మేరకు పీజీఆర్ఎస్ నందు లక్ష్యాలను చేరుకోవాలంటే గ్రామస్థాయి అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. వేగంగా అంతే స్పష్టతతో పనిచేయాలనే ఉద్దేశంతో విఆర్ఓలను, విలేజ్ సర్వేయర్లను పిలవడం జరిగిందని తెలిపారు.

ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 9 నెలలలో మూడు డివిజన్లను కవర్ చేయాల్సిన అవసరం ఉంటుందని, సీసీఎల్ఏ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చెప్పటం జరుగుతున్నదని, ఇప్పటికే అనంతపురం, కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందని, ఈ రోజున గుంతకల్లు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి విఆర్ఓలు మరియు విలేజ్ సర్వేయర్లును కూడా భాగస్వామ్యం చేసి వారికి అవగాహన కల్పించే విధంగా ఈ రెవెన్యూ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో డివిజన్లో జరిగే ప్రతి ప్రాధాన్యత ప్రాజెక్టును సమీక్ష నిర్వహించడం జరుగుతున్నదన్నారు.

ప్రభుత్వంలో వందలాది శాఖలు ఉన్నాయని, వాటిలో రెవెన్యూ శాఖ అతి ముఖ్యమైనదని, రెవిన్యూ శాఖలో చాలా మంది సిబ్బంది పని చేస్తున్నారని, అందరూ కూడా ఒక షెడ్యూల్, ప్లానింగ్, క్రమశిక్షణ కలిగి ఉండాలని, తరచుగా మండల గ్రామస్థాయిలో జరిగే సమావేశాలు, కమిటీలు నిర్వహణ తప్పకుండా నిర్వహిస్తూ ఉండాలని, అలాగే అనంతపురం జిల్లా నందు పాటించడం జరుగుతున్నదని అన్నారు. ఇలా క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం వలన సమస్యలను అధికారులు జిల్లా యంత్రాంగం దృష్టికి వస్తాయని, వాటిని పరిష్కరించేందుకు ఒక మార్గంగా ఉంటుందన్నారు. ఇలా చేయడం వలన పరిపాలన సజావుగా సాగుతుందన్నారు. డివిజన్ లో ప్రాధాన్యత ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ పై ప్రతి శుక్రవారం సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, వాటి పెండెన్సీ తగ్గిపోవాలన్నారు.

వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు అందజేయాలని, రెవెన్యూ సంబంధిత సమస్యలను నిర్ణీత గడువులోపే పరిష్కరించాలన్నారు. డివిజన్‌లలో ప్రతి మండలానికి తహసీల్దారులు, డిప్యూటీ తహసిల్దారులు ఉన్నారని, అభివృద్ధి పనులు వేగవంతంగా, స్పష్టంగా జరగాలన్నారు. ఎన్ హెచ్ హైవే, రైల్వే లైను, విద్యుత్తు ప్రాజెక్టులకు సంబంధించిన భూ సమస్యల పనులు వేగవంతంగా జరగాలన్నారు. రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడవ అతిపెద్ద జిల్లాగా ఉన్నందున పిజిఆర్ఎస్ అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, గతంలో జాయింట్ కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో దాదాపు నాలుగు వందలు అర్జీలు వచ్చేవని, ఇప్పుడు కూడా అంతే అర్జీలు వస్తున్నాయని, కావున జిల్లాలోని అధికారులు రెవిన్యూ సిబ్బంది నాణ్యతతో సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని, జిల్లాలో పైస్థాయి నుండి ఇంటి స్థాయి అధికారుల వరకు ఒక కమిట్మెంట్ పని చేయాలని, పిజిఆర్ఎస్‌కు సంబంధించి జిల్లాలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, డిఆర్ఓను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. పిజిఆర్ఎస్ సంబంధించి ప్రతి ఒక్క అర్జీకి సంబంధించి ఈ ఆఫీస్ ఫైల్ ను తయారుచేసి సంబంధిత అధికారులకు, శాఖలకు పంపడం జరుగుతుందని, వారు ఈ ఆఫీస్ ఫైల్‌ను ఓపెన్ చేసి చదివి దానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి వాటి నివేదికలను కనీసం 50 పదాలు ఉండే విధంగా నమోదు చేసి ఈ ఆఫీస్ ఫైల్ నందు పొందుపరచి నాణ్యమైన పరిష్కారంతో పంపాలన్నారు. రెవెన్యూ శాఖలోని వీఆర్వో, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ తదితరులకు తొందర్లో పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ వసంతబాబు, ఎస్డీసి ఆనంద్, సర్వే ఎడి రూప్ల నాయక్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, వసంతలత, రియజుద్దీన్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, డివిజన్ మండలాల తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్ లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో బస్సు ఢీకొని ఒకరి మృతి




**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 16 :** శ్రీకాళహస్తిలో నిన్న రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణానికి సమీపంలోని మిట్టకండ్రిక వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన వ్యక్తి అక్కడికక్కడే చనిపోయాడు. వన్ టౌన్ పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడు యాచకుడిగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దత్తతను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**



**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్16 :** ప్రతి బిడ్డకు రక్షిత బాల్యం అవసరం, అయినప్పటికీ కొందరు స్థిరమైన కుటుంబాన్ని కలిగి ఉండకుండా అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. క్షణిక ఆవేశములో చేసిన తప్పుల వలన కలిగిన పిల్లలను మరియు వదిలివేయబడిన పిల్లలను మరియు అనాథలను సంరక్షణ నిమిత్తము జువెనైల్ జస్టిస్ యాక్ట్ (బాలల న్యాయ చట్టం) 2015 ప్రకారము వారిని దత్తతకు అర్హులు గా గుర్తించి సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ ద్వారా నమోదు చేసుకొన్న పిల్లలు లేని తల్లి తండ్రులకు పిల్లలను చట్ట బద్ధముగా ఇవ్వటాన్ని దత్తత యొక్క ముఖ్య ఉదేశ్యము అని, చట్టబద్ధమైన దత్తతను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. మంగళ వారము మరియు బుధవారం ఇద్దరు పిల్లలను దత్తత ఇచ్చిన సందర్భములో కలెక్టర్ గారు మాట్లాడుతూ దత్తత అనేది అనాధలు అయిన పిల్లలకు ప్రేమగల మరియు వారికి అవసరము అయిన రక్షణ మరియు సంరక్షణ మరియు సురక్షితమైన వాతావరణములో పెరిగే అవకాశాన్ని అందిస్తుంది, సంరక్షణ మరియు పోషణను అందించగల కుటుంబాలతో వారిని అనుసంధానిస్తుంది అని, చట్టపరమైన దత్తత ప్రక్రియ నైతికంగా, పారదర్శకంగా ఉంటుందని మరియు ఎల్లప్పుడూ పిల్లల ఉత్తమ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. పిల్లలు లేని తల్లి తండ్రులు https://cara.wcd.gov.in నందు నమోదు చేసుకొనవలెనని లేదా మహిళా పోలీస్ లను కానీ, అంగన్వాడీ కేంద్రాలలో కానీ మరియు బాలల సంరక్షణ సమితి, తిరుపతి వారిని సంప్రదించవలెనని వారు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు యూనిఫాం పంపిణీ



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 16 :** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పురపాలక సంఘ కార్మికులకు యూనిఫాం పంపిణీ చేశారు. పుర పాలక సంఘ కార్యాలయంలో నూనె, సబ్బులు, శానిటరీ సామగ్రి అందజేశారు. కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి రిషిత రెడ్డి, టీడీపీ నాయకులు విజయ్ కుమార్, చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త

**- డాక్టర్ తులసి రెడ్డి**



**కడప పెన్ పవర్ ఏప్రిల్ 16 :** స్వర్గీయ వీరేశలింగం పంతులు గొప్ప సంఘ సంస్కర్త, రచయిత,నవ్యాంధ్ర వైతాళికుడని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు. స్వర్గీయ కందుకూరి 177 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు బుధవారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. సాహిత్యాన్ని శక్తివంతమైన ఆయుధంగా చేసుకుని బాల్య వివాహాలు,స్త్రీల పట్ల వివక్ష, అవిద్య, అవినీతి, సాంఘిక దురాచారాలను రూపుమాపుటకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని శ్లాఘించారు. స్త్రీ విద్యను,వితంతు వివాహాలను ప్రోత్సహించారు. సంఘ సంస్కరణలతో పాటు తెలుగు భాష అభివృద్ధికి కృషి చేశారన్నారు. గద్య తిక్కనగా పేరు గాంచారు. జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, నాగరాజు,రమణ, వినయ్,వెంకటేష్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 719 మందికి ఉద్యోగాలు



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 16 :** శ్రీ కాళహస్తిలో మంగళవారం జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని నిరుద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళా ఇంటర్వ్యూలకు 1824 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారిలో 719 మందిని ఎంపిక అయ్యారు. మరో 325 మందిని షార్ట్ లిస్టులో పెట్టి మరోసారి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

## తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతరను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చు భక్తులకు తగినన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి : తిరుపతి ఎం.ఎల్.ఏ ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి/పెన్ పవర్/ఏప్రిల్ 16 :** మే 6 తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేలా సంబంధిత శాఖల విభాగాలు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతరకు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉన్నదున ఎలాంటి అసౌకర్యం, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వారికి మంచి అనుభూతి కలిగేలా దర్శన సౌకర్యం కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జీ ఓ నంబర్ 9 మేరకు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో భక్తుల రద్దీ దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాతర సందర్భంగా శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్యూ లైన్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపు లు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచడం, త్రాగు నీరు, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని, ఫైర్ సేఫ్టీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం తదితర అంశాలపై ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర ముగింపు రోజులలో భక్తుల రద్దీ ని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఆటంకం కలగకుండా, తోపులాటలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రముఖుల పర్యటనల వలన దర్శన కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా తగినట్లు దర్శన సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, అడిషనల్ ఎస్.పి లా అండ్ ఆర్డర్ రవి మనోహరా చారి, తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయ ఈ ఓ జయకుమార్, జిల్లా దేవదాయ శాఖ అధికారి వెంకట కృష్ణా రెడ్డి, జిల్లా అగ్ని మాపక అధికారి రామయ్య, సెట్విన్ సి ఈ ఓ మోహన్ కుమార్, మునిసిపల్ హెల్త్ ఆఫిసర్ యువ అన్వేష్ , విద్యుత్ శాఖ ఈ ఈ చంద్ర శేఖర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్‌తో భేటీ అయిన అళహరి సుధాకర్



**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 16 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సీనియంట్రోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని ఏపి సచివాలయంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నాయకులతో కలిసి బేటి అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలో అత్యంత పొడవైన సముద్ర తీరం వెంబడి ఉన్న రామాయ పట్నం, తుమ్మలపెంట, మైపాడు, కొత్త కోడూరు, కృష్ణపట్నం, తూపిలి పాలెం, శ్రీనివాస సత్రం, బీచీలను పర్యాట కేంద్రాలుగా అభివృద్ధికి అనువుగా ఉన్నాయని, ముఖ్యంగా చెన్నై నుండి విజయవాడ హైవేలో అతిదగ్గరగా ఉన్న సముద్ర తీరం కావలి నియోజకవర్గం లోని తుమ్మలపెంట బీచ్, కావున పర్యాటక కేంద్రంగా బోట్ షికారుకి, రిసార్ట్స్ ఏర్పాటు చేస్తే మా జిల్లానుంచి ప్రభుత్వానికి ఆదాయవనరు అవుతుందని తెలిపారు. టెంపుల్ టూరిజం, పర్యాటకరంగ పరంగా నెల్లూరు జిల్లాని అభివృద్ధి చెయ్యొచ్చని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నెల్లూరు టౌన్ ప్రెసిడెంట్ సుజయ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ కుమార్, కోవూరు నియోజకవర్గ సమన్వయకర్త చిప్పడి శ్రీనివాసులు రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బంకులకు వసతులు కల్పించండి సీపీఐ డిమాండ్

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 16 :** శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన బంకులకు కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు సీపీఐ నాయకులు గోపి, గురవయ్య బుధవారం వినతిపత్రం సమర్పించారు. మార్కెట్ వద్ద ఉన్న బంకులను తొలగించి శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ ఎదురుగా ఇచ్చారు. 3 నెలలుగా అయినప్పటికీ కరెంట్, నీటి వసతి సదుపాయాలు లేకపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నట్లు వారు వాపోయారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో సింగర్ సమీరా



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 16 :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని సింగర్ సమీరా భరద్వాజ స్నేహితులతో బుధవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకంగా రాహు కేతు పూజలు చేయించారు. ఆలయంలోని మృత్యుంజయ స్వామి వారి సన్నిధి వద్ద ఆలయ అధికారులు వారికి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఇంటి పట్టా కోసం దరఖాస్తు.. నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**




**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్16 :** నివాసం కోసం పేదలు ఆక్రమించుకొని ఇళ్లు నిర్మించుకున్న అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లోని వాటిని క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు మీడియాతో జిల్లా కలెక్టర్ జెసి శుభం బన్సల్ తో కలసి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు నంబరు 30, తేదీ: 29.01.2025 న ప్రభుత్వం జారీ చేసిన క్రమబద్ధీకరణ పథకం – 2025 (రెగ్యులరైజేషన్ స్కీం – 2025) కింద ఆక్షేపణ లేని ప్రభుత్వ భూముల్లో ఆక్రమించుకుని ఇల్లు కట్టుకున్న వారు ఎవరైనా ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటే క్రమబద్ధీకరించి సంబంధిత దరఖాస్తుదారుడికి ఇంటి పట్టాను మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ పథకం 150 చదరపు గజాలు (స్క్వేర్ యార్డ్స్) లోపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని ఇల్లు కట్టుకున్న వారికి ఉచితంగా క్రమబద్ధీకరణ చేసి ఇంటి పట్టా మంజూరు చేస్తుందన్నారు. 2019 అక్టోబర్ 15 తేదీని కట్ ఆఫ్ డేట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమబద్ధీకరణ పథకం 2025 ఒక మంచి సదవకాశమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఇక రైళ్లలోనూ ఏటీఎం సేవలు..!



షాపింగ్ కాంప్లెక్స్‌లు, పెద్దపెద్ద కార్యాలయాల్లోనూ ఏటీఎం సేవలను చూస్తున్నాం. త్వరలో కదిలే ఏటీఎంలు కూడా రానున్నాయి. ప్రయాణికుల కోసం రైళ్లలోనూ ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది.

## స్కూల్ పిల్లలతో వెళుతున్న ఆటో బోల్తా.. ఇరువురికి గాయాలు



**బంగారుపాళ్యం/పెన్ పవర్/ఏప్రిల్ 16 :** బంగారు పాల్యం మండలం,చిత్తూరు పలమనేరు నేషనల్ హైవే సర్వీస్ రోడ్, చరణ్ డాబా సమీపంలో పాలేరు గ్రామస్తుడు షణ్ముగాం అను అతనికి చెందిన ఆటో ఏపీ 03 15 53 నెంబర్ గల ఆటోలో బంగారు పాల్యం హైస్కూల్ నుంచి, భవిత స్కూల్ నుంచి, చైతన్య స్కూల్ నుంచి పిల్లలను ఆటోలో వాళ్ల గ్రామానికి తీసుకుని వెళుతూ ఉండగా మార్గమధ్యలో ఈ దినం మధ్యాహ్నం 1.10 గంటలకి ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడటంతో ఆటోలో ఉన్న పాలమాకుల పల్లి గ్రామానికి చెందిన డి.ప్రకాష్ కుమారుడు డి.పి.యువతేజ్, 11 ఇయర్స్ ఇతను భవిత స్కూల్‌లో మూడవ తరగతి చదువుతున్నాడు. ఇతనికి ప్రమాదంలో ఎడమకాలుకు బలమైన రక్త గాయం అయినది.అలాగే పాలేరు గ్రామానికి చెందిన సౌమ్యశ్రీ వయస్సు 14 సంవత్సరాలు D/O జీవన్ బాబు అను పాపకి కుడి చెవి, కాళ్లు చేతులకు రక్త గాయం అయినది. ఇరువురిని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం చిత్తూరుకి తీసుకెళ్లారు. ఈ ప్రమాదానికి కారణమైన షణ్ముగాంపై కేసు నమోదు చేయడం అయింది. ఈ కేసు బంగారు పాలెం పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ పి.రామచంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** చంద్రశేఖర పురం మండలంలోని పంచాయతీలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వాహణతో పాటు చెత్త నుండి సంపద సృష్టించాలని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2014 టిడిపి అధికారములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు, డంపింగ్ యార్డులు నిరుపయోగముగా ఉన్నాయి. గత ప్రభుత్వము చెత్త సంపద కేంద్రాలు, డంపింగ్ యార్డ్ లు నిర్వహణ పట్టించుకోకపోవడంతో అవి కొన్ని పంచాయతీల్లో శిథిలావస్థకు చేరాయి. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టి షెడ్లు, గదులు, తొట్లు ఏర్పాటు చేసి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి సంపద సృష్టించాలని లక్ష్యంతో పారిశుద్ధ్య కార్మికుల ద్వారా తడి పొడి చెత్తలను తరలించి సంపద తయారు కేంద్రాల్లో వేరువేరుగా వాటిని ప్రాసెస్ చేసి వానపాములను వినియోగించి ఎరువులు తయారు చేసి ఆ ఎరువులను గ్రామాలలోని రైతులకు విక్రయించి రైతుల ద్వారా వచ్చిన నగదును పంచాయతీ నిర్వాహనకు వినియోగించుకొనుటకు మంచి ఆలోచనతో కార్యాచరణ చేపట్టారు కానీ ప్రభుత్వము నిర్మాణం చేపట్టిన క్షేత్ర స్థాయిలో ఎక్కడ వినియోగం లేక గ్రామాలలోని రోడ్ల ప్రక్కన మరియు కాళీ ప్రదేశాలలో పడేసి కాల్చి వేస్తున్నారు. లక్షలు వెచ్చించి చెత్త డంపింగ్ యార్డ్ లు నిర్మించినప్పటికీ కొన్ని చోట్ల గోడలు పగిలి నెర్రెలు, తొట్టిలు పగిలి శిథిలావస్థకు చేరాయి మరికొన్ని చోట్ల చిల్ల చెట్లు పెరిగి నిరుపయోగముగా ఉన్నాయి, డోర్లు కిటికీలు చెదులు పెట్టి దెబ్బతిన్నాయి ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి నిరుపయోగంగా ఉన్న చెత్త సంపద కేంద్రాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొచ్చి పంచాయతీలకు ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పలువురు ప్రజలు కోరారు.

# గిరిజనులు పిల్లలను బాగా చదివించుకోవాలి

**గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి**

**గిరిజన హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**

**జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి జడ్జి ఎం.ఎస్.భారతి**






**చిత్తూరు పెన్ పవర్ ఏప్రిల్ 16 :** గిరిజనుల హక్కులు చట్టాలపై గిరిజన ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఎస్. భారతి పేర్కొన్నారు. బుధవారం గంగాధర్ నెల్లూరు మండలం, కలిజీవేడు పంచాయితీ, కె.నాశంపల్లి ఎస్టీ కాలనీ నందు జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఎస్. మూర్తి, గ్రామ సర్పంచ్ నీలావతి తో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన హక్కులు చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గిరిజనుల హక్కుల చట్టాలపై గిరిజన ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గిరిజనుల హక్కులను కాపాడేందుకు మరియు వారి సంక్షేమం కోసం, భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యమైన చట్టాలు పౌర హక్కుల రక్షణ చట్టం, అటవీ హక్కుల చట్టం, పంచాయతీ (స్థానీయం) చట్టం మరియు గిరిజన సంక్షేమ పథకాలు రాజ్యాంగంలో పొందుపరచడమైనదన్నారు. ఈ చట్టాలు గిరిజనుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను రక్షించడమే లక్ష్యంన్నారు.

**ముఖ్య చట్టాలు :**

పౌర హక్కుల రక్షణ చట్టం:

ఈ చట్టం షెడ్యూల్డ్ తెగలపై జరిగే అఘాయిత్యాలను నిరోధించడానికి రూపొందించబడిందని. ఇది వారికి వ్యతిరేకంగా వేధింపులు, అవమానాలు మరియు వేధింపులను నిరోధించడంలో సహాయపడుతుందన్నారు.

**అటవీ హక్కుల చట్టం :**

ఈ చట్టం గిరిజనులకు మరియు అటవీ నివాసితులకు వారి భూమి, అటవీ వనరులపై హక్కులను కల్పిస్తుందని. గిరిజనులు అడవులలో నివసిస్తున్నందున, వారు అడవులను ఉపయోగించుకునే హక్కును కలిగి ఉంటుందని తెలిపారు.

**పంచాయతీ (స్థానీయం) చట్టం :**

ఈ చట్టం గిరిజన గ్రామ పంచాయతీలకు అధిక స్వయంప్రతిపత్తిని ఇస్తుందని. ఇది గిరిజనుల సామాజిక, ఆర్థిక, రాజకీయ నిర్ణయాలలో పాల్గొనడానికి సహాయపడుతుందన్నారు.

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని. విద్య, ఆరోగ్యం, ఉపాధి, గృహాలు మరియు ఇతర అవసరాలను తీర్చడానికి సహాయపడతుందన్నారు. ఈ చట్టాలు మరియు పథకాలు గిరిజనుల సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ హక్కులను రక్షించడానికి సహాయపడతాయి మరియు వారి అభివృద్ధికి దోహదపడతాయిని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలు గురించి అవగాహన చేసుకుని వాటికి అనుగుణంగా గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. గిరిజనులకు సంబంధించి ఏమైనా కోర్టులలో కేసులు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పిల్లల సంబంధించి పాఠశాలల్లో అనేకమైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పిల్లలందరినీ బడికి పంపించి బాగా చదివించుకోవాలన్నారు. చదువుకున్నప్పుడే మీ జీవితాలు మెరుగుపడతాయని సమాజంలో మీరు కూడా గౌరవంగా జీవించడానికి చదువు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 18 నుండి 21 సంవత్సరాలు నిండిన పిల్లలకు మాత్రమే వివాహాలు చేయాలని, 18 సంవత్సరాల కంటే ముందుగా వివాహాలు జరిపిస్తే తల్లిదండ్రుల పైన మరియు వారిని ప్రోత్సహించిన వారిపై కేసు నమోదు చేసి రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చూచించారు. ఈ కాలనీకి సంబంధించి అందరికీ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు ఉన్నాయా, అర్హులైన వారికి పెన్షన్ అందుతున్నాయా, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని,అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కాలనిలో కొందరికి రేషన్ కార్డులు లేవని, ఈ కాలనీకి సంబంధించి బర్రెల గ్రౌండ్ లేదని,గుడికి స్థలం లేదని జడ్జి దృష్టికి తీసుకురాగా వీటికి సంబంధించి రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. వీటికి సంబంధించి ఎలాంటి చర్య తీసుకున్నారు అన్న సమాచారాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ గారికి నివేదిక అందజేయాలని రెవిన్యూ అధికారి ని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రానికి సంబంధించి చిన్నపిల్లలకు గర్భవతులకు ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, చిక్కీలు సక్రమంగా మీకు అందిస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఎస్. మూర్తి మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎస్టీ కాలనీకి సంబంధించి బర్రెల గ్రౌండ్ లేక ఇబ్బంది పడుతున్నారు అన్న సమస్యను ఇప్పుడే జడ్జి గారికి దృష్టికి తీసుకు వచ్చారని, దీనిపై రెవెన్యూ అధికారులతో మాట్లాడి బర్రెల గ్రౌండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో గిరిజన పిల్లల విద్యార్థులకు గురుకుల వసతి గృహాలు ఉన్నాయని, అక్కడ పిల్లలను చేర్పించి బాగా చదివించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఐసిడిఎస్, సూపర్వైజర్ సంధ్య విఆర్ఓ ఫాతిమా, డాక్టర్ శ్రీనివాసులు, మెడికల్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**కావలి అభివృద్ధి నా ప్రధాన అజెండా**

**సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు ఎమ్మెల్యే**







**కావలి పెన్ పవర్ – ఏప్రిల్ 16 :** కావలి పట్టంలో ఉన్న 32 పార్కులని అభివృద్ధి చేసుకుందామని, దీని కోసం దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. మూడవ రోజు బుధవారం కావలి పట్టణంలోని 8వ వార్డులో ఇంటింటికీ ఎమ్మెల్యే కార్యక్రమంలో శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. స్థానిక వార్డులోని ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి సమస్యను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అప్పటికప్పుడు పూర్తి చేయగల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. రేషన్, పెన్షన్ సమస్యలు కూడా త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ లను త్వరలో నిర్మిస్తామని తెలిపారు. కరెంట్ స్థంబాలు, వైర్లు వెనువెంటనే మారుస్తామని తెలిపారు. స్థానిక ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్థానిక వివేకానంద పార్కులో వ్యాయామ పరికరాలను ఆయన ప్రారంభించారు. షాధి మందిల్ రోడ్డు వద్ద, స్పందన హాల్ వద్ద టీడీపీ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం పార్కులు అభివృద్ధి చేయాలనే ధ్యేయంగా పని చేస్తున్నట్లు వివరించారు. దాతలు ముందుకు వచ్చి పార్కుల అభివృద్ధికి సహకరించాలన్నారు. పార్కుల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి వారి తల్లిదండ్రుల పేర్లు గాని, గురువుల పేర్లు గాని పెట్టుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకోసం దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతు బజార్ వద్ద మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కావలిని కాపు కాస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు. ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం మా బాధ్యత, ఎలాంటి సమస్యలకైనా అక్కడే పరిష్కారం చూపుతూ ముందుకు వెళ్తున్నామన్నారు. కావలిలో పేద, మధ్యతరగతి ప్రజల జోలికి ఎవరు వచ్చినా చూస్తూ ఊరుకోనన్నారు. కావలి నియోజకవర్గం లో ఇల్లు కట్టుకునే పేదవారు ట్రాక్టర్లలో మట్టి తోలుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా టిప్పర్లలో బయట ప్రాంతాలకు మట్టి తీసుకెళ్లి అమ్ముకోవడం లేదన్నారు. అభివృద్ధి చేసే వారికి అన్ని కార్యక్రమాలు మంచిగానే కనిపిస్తాయని, దొంగ పనులు చేసే వారికి అన్ని దొంగ పనులు లాగే కనిపిస్తాయన్నారు. కావలి అభివృద్ధి నా ప్రధాన అజెండా, కావలిలో రామ రాజ్యాన్ని నడిపిస్తామని తెలిపారు. వ్యాపారస్తులు స్వేచ్ఛగా వారి వ్యాపారాలు చేసుకునేలా సహకరిస్తున్నామని, గత ప్రభుత్వంలో మాదిరిగా బ్లాక్మెయిల్ చేసి వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టడం లేదన్నారు. వీలైతే అభివృద్ధిలో సహకరించాలని, అంతేకానీ నోటికొచ్చింది మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. మన కావలి ని మనం పరిరక్షించుకోవాలి, మన కావలిని మనం శుభ్రంగా పెట్టుకోవాలి, మన ప్రాంతాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఏ ఒక్కడి వల్ల అభివృద్ధి అనేది జరగదని, అందరూ సహకరించినప్పుడు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికలు పూర్తి అయినవి కాబట్టి రాజకీయాలకు సంబంధం లేకుండా మన ప్రాంత అభివృద్ధికి అందరూ కూడా కలిసి రావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఎమ్మెల్యే కార్యాలయంలో ఒక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, ఆ గ్రీవెన్స్ సెల్ ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరం ఆర్పిఎఫ్ సిఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఈ. నాగేశ్వరరావు



**పెన్ పవర్ ధర్మవరం ఏప్రిల్ 16 :** ధర్మవరం ఆర్పీఎఫ్ సిఐగా ఈ. నాగేశ్వరరావు పదవి బాధ్యతలను చేపట్టారు. వీరు గుంతకల్ ఆర్పీఎఫ్ విభాగం నుండి ధర్మవరం రైల్వే ఆర్పిఎఫ్ సిఐగా బదిలీపై వచ్చారు.గతంలో ఉన్నటువంటి బోయ రవికుమార్ గుంతకల్ రైల్వే అధికారుల ఆదేశాల మేరకు చిత్తూర్ ఆర్పీఎఫ్సిఐ గా బదిలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఇటీవలే చిత్తూరుకు బదిలీ అయిన బోయ రవికుమార్ కి ఘనంగా సన్మాన సభను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నూతన ఆర్పిఎఫ్సిఐ గా ధర్మవరం రైల్వే ఆర్పిఎఫ్ సిఐగా వచ్చిన ఈ నాగేశ్వరరావుకు కార్యాలయ సిబ్బంది, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్పీఎఫ్సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులు రైల్లో ప్రయాణం చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, పరిచయం లేని వ్యక్తులతో పరిచయాలు పెట్టుకోరాదని తెలిపారు. రైలులో ప్రయాణం చేసేటప్పుడు విలువైన వస్తువులతో ప్రయాణం చేయరాదని తెలిపారు. రైలులో మీకు ఏదైనా సమస్య ఏర్పడితే సమాచారాన్ని వెనివెంటనే తెలియజేసే పరిష్కరించబడుతుందని తెలిపారు. రైళ్లల్లో వివిధ రకాలుగా దొంగలు ఉంటారని, అప్రమత్తంగా ఉన్నప్పుడే మీరు సుఖవంతమైన ప్రయాణాన్ని చేస్తారని వారు తెలిపారు. రైల్వే ప్రయాణికులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ రైల్వే శాఖ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# ఒంటిమిట్ట శ్రీ సీతారాముల సేవలో....

**జిల్లా యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభినందనలు...!**

**కడప, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ప్రణాళికాబద్ధంగా, బాధ్యతాయుతంగా, నిబద్ధతతో కల్యాణ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా అధికారులు, అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభినందనలు తెలియజేశారు. ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణోత్సవ విజయవంతంలో కీలక పాత్ర పోషించిన జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తూ బుధవారం సాయంత్రం శిల్పారామంలో.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అభినందన సభను ఏర్పాటు చేశారు.

## తిరుపతిలో హోమ్‌స్టేల మూల్యాంకన సమర్పణ



తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 16 : ఆంధ్రప్రదేశ్‌లో హోమ్‌స్టేలను స్థాపించడానికి ప్రతిపాదిత విధానంతో పాటు తిరుపతి జిల్లాలోని హోమ్‌స్టేలపై వివరణాత్మక మూల్యాంకన నివేదికను నేటి బుధవారం ఉదయం కలెక్టరేట్‌లో తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌కి సమర్పించారు. ఈ నివేదికను శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తిరుపతి నుండి ప్రొఫెసర్ మరియు MBA విభాగం అధిపతి డాక్టర్ ఎం.నీరజ MBA ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. గౌతమి తయారు చేసి సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ప్రాంతీయ డైరెక్టర్ మరియు తిరుపతి హబ్‌లోని APTDC లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. రమణ ప్రసాద్ కూడా ఈ సమర్పణలో పాల్గొన్నారు. పర్యాటక విధానాన్ని మార్గనిర్దేశం చేయడం, సందర్శకుల అనుభవాన్ని మెరుగుపరచడం హోమ్‌స్టేల ద్వారా స్థిరమైన మరియు కమ్యూనిటీ ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ఈ నివేదిక లక్ష్యం.

# వరి పంటలో ప్రత్యేక కాలువ ద్వారా నీటిని బయటకు పంపాలి

**మండల వ్యవసాయాధికారి బి.సంపత్ కుమార్**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 16 :** మంగళవారం సాయంత్రం కురుస్తున్నటువంటి అకాల వర్షానికి వరి పంటలో నీళ్లు నిలబడినట్లయితే వరి పంటను కాపాడటానికి పొలంలో నీరు నిలిచిపోకుండా ప్రత్యేక కాలువల ద్వారా బయటికి పంపవలెనని మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు. చెన్నపునాయునిపల్లి,రేగులచెలక మరియు దర్శిగుంటపేట గ్రామాలలో వరి, నువ్వులు పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం వరి పంట కోత మరియు నూర్పిడి దశలో ఉందని అకాల వర్షానికి నూర్చిన ధాన్యం తడిచినట్లైతే ఒక క్వింటా ధాన్యానికి ఒక కిలో ఉప్పు మరియు నాలుగు కిలోల వరి ఊక కలిపి ఆరబెట్టినట్లయితే గింజలు మొలకెత్తవని తెలిపారు. వరి పనలు తడిసినప్పుడు గింజలు మొలకెత్తే అవకాశం ఉంది కావున 5% ఉప్పు ద్రావణం అనగా 50 గ్రాముల కల్లు ఉప్పు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే మొలకలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. వెంకటేశ్వర్లు,వి. చిరంజీవి, పి. వి. అనూష మరియు ఆయా గ్రామాలోని రైతుల పొలాలను సందర్శించారు.

## ఆరో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ జరుగుతున్న ఆరో తరగతి ప్రవేశ పరీక్షల్లో భాగంగా కనిగిరి మోడల్ స్కూల్‌లో బుధవారం మోడల్ పరీక్షకు 132 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోగా 88 విద్యార్థులు పరీక్ష రాసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ తులసి పద్మావతి తెలిపారు.